**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.16.10.2018.**

# బైకు దొంగిలించిన కేసులో నిందితునకు జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో**నమోదైన క్రైం.నెం.197/2018 సెక్షన్ 379, 411 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, సనత్‌నగర్, కానూరుకు చెందిన షేక్ బాజీ(20)పై ది.16.10.2018న 12వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఏలూరు, సత్రంపాడుకు చెందిన వట్టికుండ రమేష్(35) అను అతను 25.07.2018న ఉదయం పదిగంటల సమయంలో గన్నవరం సెంట్‌జాన్స్ స్కూలుకు వచ్చి తనకున్నటువంటి బైకును స్కూలు బయట పార్క్‌చేసి లోపలికి వెళ్ళి, తిరిగి తన పని అయిన తరువాత వచ్చిచూడగా తన బైకు కనిపించలేదు, సదరు బైకును పై నిందితుడు ఎవరికీ అనుమానం రాకుండా దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో వట్టికుండ రమేష్(35) ఇచ్చిన ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ సుబ్రహ్మణ్యంగారు కేసు నమోదు చేయగా, సిసిఎస్ పోలీసువారు దర్యాప్తు చేసి నిందితుడైన షేక్ బాజీ(20)ని ది.13.08.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి దర్యాప్తులో భాగంగా నిందితుడైన షేక్ బాజీ(20) నేరం చేసినట్లు ఒప్పుకున్నందున 12వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి డి.షర్మిలా గారు ది.16.10.18న నిందితునకు రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---